పెద్దమ్మగుడిలో నాలుగో రోజూ నవరాత్రి ఉత్సవాలు

అమ్మవారిని దర్శించుకుంటున్న హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు జడ్జి దంపతులు

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 12: మండలంలోని పెద్దమ్మతల్లి దేవాలయంలో శ్రీదేవీ వసంత నవరాత్రి ఉత్సవాలు మూడు రోజులుగా వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగాంగా నాలుగో రోజు శుక్రవారం కూడా స్థానిక అర్చకులు, ఖమ్మం నుంచి వచ్చిన రుత్వికులు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేకంగా 108 కలశాలతో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. లక్ష కుసుమార్చన, నీరాజన మంత్రపుష్పం కార్యక్రమాలు చేపట్టారు. పంచహారతుల కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు జడ్జి ఎం.వెంకటేశ్వరావు – శిరీష దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజాలు చేశారు. ఈవో సుదర్శన్ పర్యవేక్షించారు.

పర్ణశాల రామయ్య సన్నిధిలో జీయర్ స్వామి

రామయ్య సన్నిధిలో రామానుజ జీయర్‌స్వామి

పర్ణశాల, ఏప్రిల్ 12: పర్ణశాల రామయ్యను దేవానాథ రామానుజ జియర్ స్వామి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజ చేశారు. అనంతరం పంచవటి, నారచీరెల ప్రాంతాన్ని సందర్శించారు. ఆయన వెంట ఆలయ అర్చకులు శేషకిరణ్ కుమార్ చార్యులు, రామభద్రాచార్యులు, భరద్వాజ్ చార్యులు, వెంకటాచార్యులు, నవమి ఫెస్టివల్ ఆఫీసర్ అనీల్ కుమార్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరిస్తా..

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జారే

అశ్వారావుపేట రూరల్/అశ్వారావుపేట, ఏప్రిల్ 12: తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని గుమ్మడవల్లి, కోయరంగాపురం, గణేష్ నగర్, నాగులగుంపు, వడ్డె రంగాపురం, నారాయణపురం, మల్లాయిగూడెం గ్రామాల్లో పర్యటించారు. తాగునీటి సమస్యలను తెలుసుకున్నారు. అధికారులతో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బోరు నిర్మాణాలను పరిశీలించారు.

రేపు పాల్వంచలో అథ్లెటిక్స్ సెలెక్షన్ ట్రయల్స్

పాల్వంచ, ఏప్రిల్ 12: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14న ఆదివారం ఉదయం 8 గంటలకు పాల్వంచ శ్రీనివాసకాలనీ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్స్‌లో జిల్లా మిడిల్, లాంగ్ డిస్టెన్స్ అథ్లెటిక్స్ సెలెక్షన్స్ ట్రయల్స్ నిర్వహిస్తామని అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మహిధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలు 14, 16, 18, 20 ఏళ్లలోపు వయసున్న బాలబాలికలకు, స్త్రీ పురుషులకు ఉంటాయన్నారు. ఇందులో 100, 400, 800, 1500, 3000, 5000 మీటర్ల పరుగు పందెంలో పోటీలు ఉంటాయని వివరించారు. ప్రతిభ కనపర్చిన వారిని ఈ నెల 28న సూర్యాటపేలో జరిగే రాష్ట్ర పోటీలకు పంపుతామని అన్నారు. మరింత సమాచారం కోసం కోచ్ నాగేందర్‌ను 9963659598 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఆటోమొబైల్ వర్క్‌షాపులో అగ్నిప్రమాదం

రూ.20 లక్షల ఆస్తినష్టం

మంటలను అదుపు చేస్తున్న ఫైర్ సిబ్బంది

పాల్వంచ, ఏప్రిల్ 12: పాల్వంచలోని ఓ ఆటోమొబైల్ వర్క్‌షాపులో శుక్రవారం సాయంత్రం ప్రమాదవశాత్తూ అగ్నిప్రమాదం సంభవించింది. రూ.20 లక్షల మేర ఆస్తినష్టం జరిగింది. స్థానిక కథనం ప్రకారం.. పాల్వంచకు చెందిన ఎద్దు వెంకన్న పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆటోమొబైల్ వర్క్‌షాపు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం ఉదయం నుంచి అదే వర్క్‌షాపులో పనిచేసిన అతడు.. సాయం త్రం షట్టర్లు మూసివేసి ఇంటికి వెళ్లాడు. ఆ తరువాత కొద్దిసేపటికి షాపులోనుంచి దట్టమైన పొగలు బటయకు వస్తున్నాయి. స్థానికులు ఈ విషయాన్ని గమనించి వెంటనే యజమానికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. ఈలోపు కొత్తగూడెం, కేటీపీఎస్ ఫైర్ స్టేషన్లకు కూడా సమాచారం అందించారు. బాధితుడు ఘటనా స్థలానికి చేరుకొని షట్టర్లు ఎత్తడంతో అగ్నికీలలు ఎగిసిపడ్డాయి. ఇంతలో ఫైర్ సిబ్బంది అప్రమత్తమై మంటలను అదుపు చేశారు. జాతీయ రహదారి పక్కనే ఈ ప్రమాదం జరగడంతో స్థానికులు, ప్రయాణికులు పెద్ద సంఖ్యలో అక్కడ గుమిగూడారు. పట్టణ ఎస్సై బాణాల రాము ఆధ్వర్యంలో పోలీసులు జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. అర్ధగంట తరువాత మళ్లీ మంటలు చెలరేగాయి. మరోసారి ఫైర్‌సిబ్బంది వచ్చి వాటిని అదుపుచేశారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లుగా బాధితుడు తెలిపారు. పాల్వంచ పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'సీనియర్ సిటిజన్స్' ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ

దుస్తులు పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

చుంచుపల్లి, ఏప్రిల్ 12: మండలంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల్లో దుస్తులు సేకరించి వాటిని మారుమూల గ్రామాల్లో ఉండే నిరుపేదలకు పంపిణీ చేస్తున్నారు. ఇందులో భాగంగా జూలూరుపాడు మండలం పడమటి నర్సాపురం గ్రామంలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు నాణ్యమైన దుస్తులను హెచ్ఎం సుభద్ర, టీచర్ వెంకట్ సమక్షంలో శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గత పదేళ్లుగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. సభ్యులు మైనేని నాగేశ్వరరావు, ధర్మారావు, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

'నవమి' విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

వీసీలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో

భద్రాచలం, ఏప్రిల్ 12 : భద్రాచలంలో ఈ నెల 17, 18 తేదీల్లో జరిగే శ్రీరామ నవమి, మహా పట్టాభిషేకం మహోత్సవాల కోసం నియమించబడిన అధికారులు ప్రత్యేక శ్రద్ధతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ తెలిపారు. శుక్రవారం ఐటీడీఏ క్యాంప్ ఆఫీసు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శ్రీరామ నవమి, పట్టాభిషేకం మహోత్సవాల కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్య శిబిరంలో విధులు నిర్వహించే సిబ్బంది ఫోన్ నెంబర్లు, వారి లొకేషన్లను డీఎంహెచ్‌వో దగ్గర పెట్టుకోవాలని తెలిపారు. స్వామివారి కల్యాణం వీక్షించడానికి వచ్చే బాలింతల కోసం రెండు సెంటర్లను ఏర్పాటు చేయాలని, మహిళలకు అవసరమైన ఏర్పాట్లను జిల్లా మహిళా సంక్షేమాధికారి చూడాలన్నారు. ముఖ్యంగా శానిటేషన్ విషయంలో పంచాయతీ సిబ్బంది చాలా అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. కల్యాణం జరిగే మిథిలా ప్రాంగణంలో ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. ఎండల తీవ్రత దృష్ట్యా మజ్జిగ ప్యాకెట్లు, మంచినీరు అందుబాటులో ఉంచాలని చెప్పారు. భక్తుల కోసం ప్రస్తుతం 100 టాయిలెట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, అదనంగా మరో 150 తాత్కాలిక టాయిలెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పర్ణశాలలో కూడా ప్రస్తుతం ఉన్న వాటికి అదనంగా నిర్మించాలని చెప్పారు. ఈవో ఎల్.రమాదేవి, ఆర్డీవో దామోదర్‌రావు, డీఎంఅండ్‌హెచ్‌వో శిరీష, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ తిరుమలేశ్, డీడబ్ల్యూవో విజేత, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షరీఫొద్దీన్, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

బోరు పాయింట్‌ను ఎంపిక చేస్తున్న అధికారులు

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 12: మండలంలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా శివారు ప్రాంతాల ప్రజలకు మంచినీటి ఇబ్బందులు రాకుండా బోర్లను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. మండలంలోని శివారు గ్రామాలైన చిరుతానిపాడు, పెద్దకలస, రాళ్లచిలక గ్రామాల్లో జియాలజిస్ట్ అధికారులతో కలిసి శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న గ్రామాల ప్రజలు వాగులు, చెలమలల్లో నీటిని తాగుతూ అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. ఎండలు అధికంగా ఉండడంతో వారికి మంచినీరు లభిండచం కష్టమవుతోందని అన్నారు. అందువల్ల మూడు గ్రామాల్లో బోర్లు వేసేందుకు పాయింట్లను గుర్తించినట్లు వివరించారు. శని, ఆదివారాల్లో బోర్లు వేస్తామని చెప్పారు..నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నీలావతి, జియాలజిస్ట్ అధికారులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

మణుగూరు సీఐ సతీష్‌కుమార్

గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ సతీశ్‌కుమార్

మణుగూరుటౌన్, ఏప్రిల్ 12 : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, చదువు, క్రీడల్లో రాణించి మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని మణుగూరు సీఐ సతీశ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన పగిడేరు పంచాయతీ విప్పలగుంపు ఆదివాసీ గ్రామాన్ని సందర్శించి స్థానికులతో మాట్లాడారు. యువకులు తమకు వాలీబాల్ కిట్ కావాలని సీఐని కోరగా.. వారిని మణుగూరు పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి వాలీబాల్‌కిట్ అందజేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధిని మసకబార్చేందుకు కుట్ర

మాట్లాడుతున్న మర్రి మల్లారెడ్డి

అశ్వాపురం, ఏప్రిల్ 12: మొండికుంట మాజీ సర్పంచ్, నెల్లిపాక సొసైటీ మాజీ చైర్మన్‌గా ఉన్నప్పుడు తాను చేసిన అభివృద్ధిని మసకబార్చేందుకు కొందరు నాయకులు కుట్ర పూరితంగా ఆరోపిస్తున్నారని మొండికుంట మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ మండల కార్యదర్శి మర్రి మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. గతంలో బీ గ్రేడ్‌లో ఉన్న నెల్లిపాక సొసైటీని తన పదవీ కాలంలో ఏ గ్రేడ్‌లోకి తీసుకువచ్చి ఉమ్మడి జిల్లాలోనే ప్రథమ వరుసలో నిలిపానన్నారు. అభివృద్ధిలో తనతో పోటీపడలేక దుష్ప్రచారాలు చేసి నిధులు దుర్వినియోగమంటూ చెబుతున్నారని, వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో పాటి మన్మధరెడ్డి, రామగిరి భాస్కర్, వెంగలి భిక్షంరెడ్డి, శ్యామలపల్లారెడ్డి, పగడాల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ఠ

పడుగోనిగూడెంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ

గుండాల, ఏప్రిల్ 12: మండలంలోని పడుగోనిగూడెం రామాలయంలో ఉమామహేశ్వర స్వామి ఆలయ జీవధ్వజ శిఖర ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు వూకె నాగయ్య శుక్రవారం నిర్వహించారు. గడెపల్లి లోకేశ్వర రావు హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మూడు రోజులుగా పూజలు నిర్వహిస్తున్నారు. చివరిరోజు శుక్రవారం భక్తులు పాల్గొన్నారు. బ్రహ్మశ్రీ కేత ముక్కుల పవణ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో త్రయహ్నిక దీక్షతో బ్రాహ్మణోత్తములచే పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

దివ్యాంగుల పాఠశాలకు కూలర్ వితరణ

కూలర్ అందజేస్తున్న వర్తక సంఘం బాధ్యులు

పాల్వంచ, ఏప్రిల్ 12: పాల్వంచలోని కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న దివ్యాంగుల పాఠశాలకు వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాశ్, నారాయణ ఎలక్ట్రికల్స్ బాధ్యుడు మనోజ్‌కుమార్ సహకారంతో రూ.20 వేల విలువైన పెద్ద కూలర్‌ను శుక్రవారం వితరణగా అందించారు. ఈ పాఠశాలలో సుమారు 40 మంది దివ్యాంగ విద్యార్థులు చదువుకుంటున్నారు. వేసవిలో ఎండలకు వీరు ఇబ్బంది పడకూడదన్న ప్రిన్సిపాల్ అభ్యర్థన మేరకు కూలర్ అందించినట్లు సదరు బాధ్యులు తెలిపారు. బచ్చు శ్రీనివాస్, డోగిపర్తి సతీశ్, మూలే రాజేశ్, అయిత కేశవ్, కంచర్ల విమల తదితరులు పాల్గొన్నారు.

దొరికిన సర్టిఫికెట్లు అందజేత

సర్టిఫికెట్లు అందజేస్తున్న నరేశ్‌కుమార్

అశ్వాపురం, ఏప్రిల్ 12: జూలూరుపాడుకు చెందిన భూక్యా విజయ్‌కుమార్–ఉమారాణి దంపతులు పని నిమిత్తం అశ్వాపురానికి వచ్చారు. తిరుగు ప్రయాణంలో వారి వద్ద నున్న బ్యాగును అశ్వాపురం సెంటర్‌లో మరిచివెళ్లారు. అశ్వాపురానికి చెందిన గొల్లపల్లి నరేశ్‌కుమార్‌కు బ్యాగు దొరికింది. అందులో వారి పిల్లల స్టడీ సర్టిఫికెట్లు, ఆదాయం ఇతర సర్టిఫికెట్లు ఉన్నాయి. సర్టిఫికెట్ల ఆధారంగా నరేశ్‌కుమార్ వారికి ఫోన్ చేసి విషయం చెప్పాడు. వారు అశ్వాపురం వచ్చాక సర్టిఫికెట్లను అందజేశారు. నరేశ్‌కుమార్‌ను పలువురు అభినందించారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం

చెక్కులు అందజేస్తున్న సభ్యులు

మణుగూరుటౌన్, ఏప్రిల్ 12: మణుగూరు మండల కమ్మ మహాజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఇంటర్ చదువుతున్న ముగ్గురు పేద విద్యార్థులకు ఒకొక్కరికి రూ.10వేల చొప్పున చెక్కులను శుక్రవారం కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కమ్మ సంఘాల సమాఖ్య ప్రతి సంవత్సరం ఇంటర్ చదివే పేద విద్యార్థులకు ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నదని, ఈ అవకాశాన్ని పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీమా చెక్కులు అందజేత

చెక్కులు ఇస్తున్న చందర్‌రావు

చండ్రుగొండ, ఏప్రిల్ 12: మండలంలోని గానుగపాడు సొసైటీ సభ్యులుగా ఉండి, ఇటీవల మృతి చెందిన రైతులకు బీమా చెక్కులను చైర్మన్ చెవుల చందర్‌రావు శుక్రవారం అందజేశారు. సొసైటీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెక్రటరీ లంక నరసింహారావు పాల్గొన్నారు.

మట్టి అక్రమ తవ్వకాల అడ్డగింత

పోలీస్ స్టేషన్‌కు తరలించిన మట్టి ట్రాక్టర్లు

అశ్వారావుపేట, ఏప్రిల్ 12: మట్టి అక్రమ తవ్వకాలను పోలీసులు శుక్రవారం అడ్డుకున్నారు. అశ్వారావుపేటకు చెందిన ఓ వ్యక్తి.. గుర్రాల చెరువు గ్రామ సమీపంలో మట్టిని అక్రమంగా తవ్వించి తరలిస్తున్నాడు. ఈ సమాచారంతో పోలీసులు అక్కడకు వెళ్లారు. జేసీబీ, ఐదు ట్రాక్లర్లను స్వాధీనపర్చుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వీటిని రెవెన్యూ అధికారులకు అప్పగించనున్నట్లు ఎస్సై శ్రీరాముల శ్రీను తెలిపారు.

అన్నదాన పథకానికి రూ.లక్ష వితరణ

రూ. లక్ష చెక్కు అందజేస్తున్న దాత రూపవతి

భద్రాచలం, ఏప్రిల్ 12: పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో అన్నదాన పథకానికి పట్టణానికి చెందిన రేపాక రూపవతి తన తల్లిదండ్రులు చారుగుళ్ల సాంబశివరావు, సీతారత్నం జ్ఞాపకార్థం తన కుమారుడు రేపాక శ్రీనివాస్, కొడలు ప్రియ వారి మనుమరాళ్లు శ్రియ, శ్లోకలతో రూ. లక్ష, అమ్మవారికి బంగారపు బొట్టు, ముక్కుపుడక, కళ్లు శుక్రవారం ఆలయ అధ్యక్షుడు పచ్చిపులుసు వెంకట సుబ్బారావుకు అందజేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుగు చారుగుళ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చారుగుళ్ల వెంకట నాగభూషణం, ఈగ రామచంద్రరావు దంపతులు, బచ్చు చంద్రశేఖర్, తెనాలి కృష్ణ, సంకా కృష్ణార్జునరావు, గాలిదేవర వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు వెండి కమండలం వితరణ

భద్రాచలం, ఏప్రిల్ 12: భద్రాచలం సీతారామచంద్రస్వామికి హైదరాబాద్‌లోని షేక్‌పేట్ చెందిన ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్స్ కాకర్ల శుభ్రుత్, శోభారాణి దంపతులు వెండి కమండలాన్ని శుక్రవారం దేవస్థానం ఈవో రమాదేవికి అందజేశారు. తొలుత వారు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని ఉపాలయాలను సందర్శించి తీర్థ,ప్రసాదాలు స్వీకరించారు.

అంబేద్కర్ వీడియో పాటల సీడీ ఆవిష్కరణ

మణుగూరుటౌన్, ఏప్రిల్ 12: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సారపాక ఐటీసీ ఉద్యోగి, గాయకుడు ముత్యాలరావు గాత్రంతో చిత్రీకరించిన వీడియో పాటల సీడీని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.

బీఆర్ఎస్ నాయకులపై సస్పెన్షన్ ఎత్తివేత

భద్రాచలం, ఏప్రిల్ 12: ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును చర్ల మండల బీఆర్ఎస్ నాయకులు కొసరాజు రాజా, బోళ్ల వినోద్, ఆలం ఈశ్వర్, శ్యామల శివ కలవడంతో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కేటీఆర్ వారిపై ఉన్న సస్పెన్షన్ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని ఆదేశించారు. కేటీఆర్ ఆదేశాల మేరకు రేగా కాంతారావు, ఎమ్మెల్సీ తాత మధు వారిపై సస్పెన్షన్ ఎత్తివేస్తున్నామని, నలుగురు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతారని అన్నారు.

విద్యుత్ మరమ్మతు పనులు వాయిదా

భద్రాచలం, ఏప్రిల్ 12: పట్టణంలో రెండోవ శనివారం మెయింటెనన్స్‌లో భాగంగా శనివారం చేపట్టనున్న విద్యుత్ మరమ్మతులను వాయిదా వేసామని విద్యుత్ డీఈ జీవన్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామ నవమి, పట్టాభిషేకం పనులను సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల శనివారం భద్రాచలం వస్తుండడంతో విద్యుత్ మరమ్మతు పనులను వాయిదా వేశామన్నారు. శనివారం విద్యుత్ సరఫరా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 12: నియోజకవర్గంలోని సుజాతనగర్ మండలంలోని 11 కేవీ సీతంపేట ఫీడర్‌లో నిర్వహణ పనుల్లో భాగంగా శనివారం ఉదయం 7:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ జీ.కిషన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీతంపేట ఫీడర్ పరిధిలోని సీతంపేట బంజర, రాఘవాపురం, లక్ష్మక్కపేట, నాయకులగూడెం, మర్రితండా, చింతల్‌తండా, నిమ్మలగూడెం, నిమ్మలగూడెం కాలనీ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వివరించారు.

టేకులపల్లిలో..

టేకులపల్లి, ఏప్రిల్ 12: టేకులపల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ హెచ్.దేవానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉదయం 8.00 నుంచి 10.00 గంటల వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

అశ్వారావుపేటలో...

అశ్వారావుపేట, ఏప్రిల్ 12: అశ్వారావుపేట సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని డిస్కం ఏడీఈ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

బీమా చెక్కు అందజేత

దుమ్ముగూడెం, ఏప్రిల్ 12: దుమ్ముగూడెం సొసైటీలో సభ్యురాలైన మండలోజు ఝాన్సీరాణి ఐదు నెలల క్రితం ప్రమాదవశాత్తు మృతిచెందారు. ఆమె సంఘంలో సభ్యురాలిగా ఉండటంతో సంఘం నుంచి బీమా ద్వారా మంజూరైన రూ.లక్ష ఈ చెక్కును మృతురాలి కుటుంబసభ్యులకు శుక్రవారం సొసైటీ అధ్యక్షుడు కిలిమి ఎల్లారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ లక్ష్మీనగరం బ్రాంచి మేనేజర్ కే నర్సింహారావు, సొసైటీ సెక్రటరీ యు ముత్తయ్య, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ–వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వాక్ చేయుట బ్యాంకుకు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికోర్స్ పద్ధతి లేని విధంగా'' తేదీ: 23 ఏప్రిల్ 2024న మ. 12.30 గం. నుండి మ. 3.30 గం. మధ్య (ఇ–వేలం సమయం) ఇ–వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	సత్తుపల్లి	xxxxxxxxxxx2787	గుంజ లక్ష్మణ రావు	88341